విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 03, ఫిబ్రవరి 2025

6న హైకోర్టు జడ్జీల బృందం కర్నూలుకు రాక

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6వ తేదీన హైకోర్టు జడ్జిల బృందం కర్నూలుకు వస్తున్నట్లు మంత్రి ఫరూక్ చెప్పారు. కర్నూలు మండలం దిన్నె దేవరపాడు వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ కు చెందిన భవనాన్ని బృందం పరిశీలించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి ఫరూక్ వెల్లడించారు.

కార్మికులకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలి

విశాలాంధ్ర - ప్యాపిలి : కూటమి ప్రభుత్వం తక్షణమే హమాలి, రిక్షా కార్మికులకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వెంకటేష్, పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో అమాలి, రిక్షా కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలో రాకముందు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తా మని అంతేకాకుండా ఇల్లు నిర్మిస్తామని హామీలు ఇచ్చారని ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటనలో తప్ప ఆచరణలో లేదని తక్షణమే ఇంటి స్థలాలు, అర్హులైన పేదలకు పింఛన్లు, మంజూరు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి, రిక్షా యూనియన్ నాయకులు శీను, నాగన్న, పెదు,తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్‌లో చేరిక

విశాలాంధ్ర - డోన్ రూరల్ : డోన్ డిపోలో ఎన్ఎంయుఐ నాయకుడు కె.సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ యూనియన్ లో 20 మంది సభ్యులు చేరిన సందర్భంగా ఆదివారం 2తేదీన డోన్‌లోని ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్ నందు డిపో అధ్యక్ష, కార్యదర్శులు మౌలాలి, ఐ.వి.ఆర్.రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఇ.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దిలేటి, మజీద్, జోనల్ కార్యదర్శి యస్.రాజశేఖర్, కర్నూలు నంద్యాల జిల్లాల కార్యదర్శులు ఏ.వెంకటేశ్వరరెడ్డి, ఆర్.శ్రీనివాసరావు, నంద్యాల జిల్లా జోనల్ నాయకులు దేవసహాయం, ఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి పి సుంకయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడుతో పాటు జిల్లా నాయకులు జి.వెంకటేశ్వర్లు, జె.వెంకటేశ్వర్లు,జి.వి.రమణారెడ్డి, 7 డిపోల డిపో,గ్యారేజ్ కమిటీ సభ్యులు,మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థికి ప్రథమ స్థానం

విశాలాంధ్ర - రుద్రవరం : జిల్లాస్థాయిలో నిర్వహించిన ప్రపంచ చిత్తడి నేలలు వ్యాసరచన పోటీలో ఆదర్శ పాఠశాల విద్యార్థిని సునీత జిల్లా మొదటి స్థానం సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ చిత్తడి నేలలు దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు సునీత, సంధ్య, మనోహర్‌లు పాల్గొన్నారని వ్యాసరచన పోటీకి గాను జిల్లా మొదటి స్థానాన్ని సునీత కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. చిత్రలేఖనం పోటీలో సంధ్య,మనోహర్ పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరచారన్నారు.ఆదర్శ పాఠశాలలో చదువుకుంటూ విద్యతో పాటు జాతీయ,రాష్ట్ర ,జిల్లా స్థాయి క్రీడలలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడం ఎంతో ఆనందించదగ్గ విషయం అన్నారు. అనంతరం కార్పొరేట్ విద్య సంస్థలకు దీటుగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాణించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. జిల్లా మొదటి స్థానాన్ని సాధించిన సునీతను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ అభినందించారు.

తృటిలో బయటపడ్డ జింకల నాగన్న కుటుంబం

సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ జింకల నాగన్న కుటుంబం ఇటీవల రహదారి ప్రమాదంలో తీవ్ర గాయాలతో ప్రాణాపాయం నుండి బయటపడిన సంఘటన సర్పంచ్ కుమారుడు మాజీ ఆలయ చైర్మన్ జింకల నారాయణ దంపతులు మరియు ఇతర కుటుంబ సభ్యులు సుమారు 8 మంది కారులో ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా సంభవించిన ప్రమాదం రెప్పపాటులో నుండి గాయాలతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్ మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్ ఇతర ప్రముఖులు నాయకులు వైసీపీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో జింకల నాగన్న నివాసానికి చేరుకుని పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సలాం, ఇందూరి ప్రతాప్ రెడ్డి,సర్పంచ్ పెద్ది రమణయ్య, మాజీ సర్పంచ్ మెరువ నాగభూషణం రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పి నరహరి, చీమల రమేష్ రాయల్, ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు.

జాతీయ రహదారిపై ప్రమాదం..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ శివార్లలోని పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కడప



నుంచి హైదరాబాదు వైపు వెళ్తున్న ప్రైవేట్ బస్సు పెట్రో ల్ బంకు సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆరెంజ్ ట్రావె ల్స్‌కు చెందిన బస్సు క్లీనర్ మురారి యుకేస్ అనే వ్యక్తి అక్కడక్కడ మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ప్రయాణి కులు ఎవరు గాయపడలేదు. బస్సు డ్రైవర్ అతివేగం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రయాణికులు తెలిపారు. మృ తిచెందిన మురారి యూకేస్ తెలంగాణ రాష్ట్రం నిజామా బాద్ జిల్లా నిర్మల్‌కు చెందినవాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

దస్తావేజులు పోయినవి

నంద్యాల జిల్లా నంద్యాల పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ ఖయ్యూం తండ్రి మహబూబ్ భాష అను నా యొక్క 620/1992 నెంబర్ గల డాక్యుమెంట్ దస్తావేజులు పోయినవి, నంద్యాల జిల్లా పరిధిలో స నెం 662 /11, 04 సెంట్ల 26 లింకులు విస్తీర్ణం గల ధస్తావేజులు పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల 9032223506 నెంబర్ కు ఫోన్ చేసి క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు. **ఇట్లు.. షేక్ అబ్దుల్ ఖయ్యూం తండ్రి షేక్ మహబూబ్ బాష , నంద్యాల పట్టణం మరియు నంద్యాల జిల్లా. ఫోన్ నెం 9032223506.**

ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదు..

విశాలాంధ్ర-డోన్ : ఇల్లు లేని నిరుపేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఈనెల 10న డోన్ తహశీల్దార్ కార్యాలయం దగ్గర జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం డోన్ పట్టణం శ్రీనివాస నగర్‌లో ఇల్లు లేని పేద ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకునే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర కేబినెట్ లో తీర్మానం చేసిన నేపథ్యంలో అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఒక సెంటు స్థలం ఇచ్చి పేద ప్రజలను ఉద్ధరించినట్లుగా చెప్పుకున్నాడని జగన్మోహన్ రెడ్డినీ విమర్శించిన కూటమి ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేకమంది ఇల్లు లేని పేద ప్రజలు ఉన్నారన్నారు. పేద ప్రజల తరఫున సీపీఐ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. డోన్ పట్టణంలో కూలి పనులు చేసుకుంటూ సొంత ఇల్లు లేని అనేక మంది పేద ప్రజలు ఉన్నారని ప్రభుత్వం వెంటనే స్థలాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.సుంకయ్య, డోన్ మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ కార్యదర్శి మోట రాముడు, పట్టణ సహాయ కార్యదర్శి ఎన్. కె రామ మోహన్,చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఏఐవైఎఫ్ డోన్ మండల కార్యదర్శి పృథ్వీ కుమార్,పట్టణ కార్యదర్శి రాఘవేంద్ర, ఏపీ మహిళా సమాఖ్య మండల ఉపాధ్యక్షురాలు, షబానా, దరఖాస్తుదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా భవన నిర్మాణం

- మైనార్టీ ఐటీఐ కళాశాల భవన నిర్మాణానికి రూ.3.92 కోట్లు మంజూరు
- ముందుకు సాగని పనులు
- అధికారుల నిర్లక్ష్యం..

విశాలాంధ్ర - చాగలమర్రి : గత వైసీపీ పాలనలో చేపట్టిన మైనార్టీ ఐటీఐ కళాశాల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. భవన పనులు పూర్తి చేయ కుండా వదిలేశారు. దీంతో భవనాల చుట్టూ ముళ్ల కంపల తో నిండుకున్నాయి. వైసీపీ పాలనలో రూ.3.92 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులకు నాటి ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, నాటి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి భూమి పూజ చేశారు. హాస్టల్ వసతి, విద్యా బోధన కోసం 16 గదులు ఉండేలా భవన పనులు చేపట్టారు. ఫ్లోరింగ్ చేయకుండా వదిలేశారు. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు అర్ధాంతరంగా పనులు నిలిపి వేశారు, పాలకులు, అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న మైనార్టీ ఐటీఐ కళాశాల భవన పనులు పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకరావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

విశాలాంధ్ర-డోన్ : గ్రామాల్లో పట్టణాల్లో విచ్చలవిడి మద్యం ఏరులై పారుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఏఐవైఎఫ్ నాయకులు మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ నక్కి రామన్న భవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డోన్ మండల సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు రణత్ యాదవ్, డోన్ మండల కార్యదర్శి పృధ్వీ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నూతన మద్యం పాలసీ లాటరీ విధానం అమలులోకి తెచ్చి ప్రైవేటు వ్యక్తులు మద్యం షాపులను దక్కించుకున్నారన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా అక్రమమద్యం అమ్ముతున్న పట్టించుకోని అధికారులు మద్యం మత్తులో నేరాలు జరుగుతున్నాయని, మద్యంకు బానిసై ప్రాణాలు పోగొట్టుకునే ఎక్కువ సంఖ్య పెరుగుతుందన్నారు. పచ్చని సంసారాలు నాశనము అవుతున్నాయని కుటుంబాలకు చిచ్చుపెడుతుందన్నారు. గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తున్నారని, ఈదుకాణాలకు సప్లై చేసే మద్యం దుకాణాలలైసెన్సులను కూడా రద్దు చేయాలన్నారు. బెల్ట్ షాప్‌లపై చర్యలు తీసుకోకపోతే మహిళలతో కలిసి అధ్వర్యంలో ఉద్యమాలు చేయడానికైనా వెనుకాడబోమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్, రాఘవేంద్ర, డోన్ మండల అధ్యక్షుడు హరి కృష్ణ,మండల సహాయ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు

విశాలాంధ్ర-డోన్ : చేతి వృత్తి దారుల సమస్యలను పరిష్కరించ కుండా నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా చేతి వృత్తి దారులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం నంద్యాల జిల్లా, డోన్ పట్టణంలో నక్కి రామన్న భవన్ చేతి వృత్తి దారుల సమాఖ్య సమావేశం సమాఖ్య నాయకులు టైలర్ రంగస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తర తరాలుగా తమ వృత్తి నైపుణ్యంతో సేవలందిస్తూ సమాజ అవసరాలు తీరుస్తున్న చేతి వృత్తి దారులను చిన్న చూపు చూస్తూ సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలం అయ్యారన్నారు. ఎంతో ఆ ర్భటంగా అమలు చేస్తున్న విశ్వ కర్మ యోజన పథకం క్రింద సాధారణ వృత్తి దారుల కు సహాయం అందించ కుండా డబ్బున్న వారికే ఉపయోగ పడే విధంగా అమలు చేస్తూ వృత్తి దారులకు మొండి చేయి చూపు తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ నినాదాలతో పేదలను, చేతి వృత్తి దారులకు సంక్షేమ పథకాలను 8నెలలు గడిచినా అమలు చేయలేదని, అందుకే చేతి వృత్తి దారుల వృత్తుల రక్షణ,ఉపాధి,సంక్షేమము కోసం చేతి వృత్తి దారులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిస్కారం అవుతాయని తెలిపారు. సమాఖ్య నంద్యాల జిల్లా కార్యదర్శి ఎం.రామ్మోహన్ మాట్లాడుతూ వివిధ రకాలుగా ఉన్న చేతి వృత్తి దారుల సమస్యలపై ప్రధానంగా రుణాలు, ఇంటి స్థలాలు, ఇల్లు, పెన్షన్ సౌకర్యాల కోసం చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా సమితి చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. డోన్ మండల, పట్టణ కార్యదర్శులు బి. నారాయణ, మోట రాముడు లు మాట్లాడుతూ అసంఘటీతం గా ఉన్న చేతి వృత్తి దారులు చేసే పోరాటాలకు సీపీఐ వెన్నుదన్నుగా ఉండి పాల్గొంటుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు ఎస్. పులి శేఖర్, పట్టణ సహాయ కార్యదర్శి ఎం.కె.రామ్మోహన్, నాయి బ్రాహ్మణ సంఘం డోన్ నాయకులు కలచట్ల చంద్ర శేఖర్, ఎఐవైఎఫ్ నాయకులు కలచట్ల రాఘవేంద్రతో పాటు రజక, గొర్ల, మేకల పెంపకం దారులు,క్షవుర, టైలర్ వృత్తి దారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

టీవీ మెకానిక్‌లు అభివృద్ధి చెందాలి

న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : టెక్నాలజీ అందుపుచుకొని టీవీ మెకానిక్లు అభివృద్ధి చెందాలని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల స్థానిక వివేకానంద ఆడిటోరియం నందు నంద్యాల జిల్లా టీవి మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నయ్య శెట్టి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, కళారాధన అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపు నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తనని సంప్రదించాలని కోరారు. అనంతరం టీవి మెకానిక్స్ కి అవసరమయిన పుస్తకం ఆవిష్కరించారు. తెలుగు దేశం జిల్లా కార్యదర్శి ఫిరోజ్ రాష్ట్ర టీవి యూనియన్ లోగో ఆవిష్కరించారు. తరువాత నంద్యాల జిల్లా టీవి టెక్నీషియన్స్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ కొత్తగా ఎన్నికయినా సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం నందు రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆర్కే రెడ్డి, కోశాధికారి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు కన్నయ్య శెట్టి, నూతన అధ్యక్షులు జయపాల్,కార్యదర్శి శివయాదవ్, కోశాధికారి వీర రెడ్డి, మెహబూబ్ బాషా, వివిధ మండలల నుండి వచ్చిన కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

రైతన్నలు బిజీ

- కూలీల కొరతతో ఇబ్బందులు
- తగ్గిన పంట దిగుబడి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : రబీలో వర్షాధారంగా సాగు చేసిన శనగ పంట ఉత్పత్తులు రైతన్నల ఇంటికి చేరుతున్నాయి. వారం రోజుల నుండి శనగ పంట కోతల్లో రైతన్నలు బిజీగా బిజీగా ఉన్నారు.కూలీల కొరతతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాలలో పంట దిగుబడి అంత ఒకేసారి వస్తున్నాడంతో మహిళ కూలీలకు విపరీతంగా డిమాండ్ పెరిగింది. కూలీల ధర అప్పటికప్పుడు పెంచిన దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో రైతన్నలు కోత యంత్రాల సహాయంతో పంటను ఒకేసారి నూర్పిడి చేస్తున్నారు. మండలంలోని బెలుం,బెలుం సింగవరం, నందిపాడు, తిమ్మనాయునిపేట,కోటపాడు, పెద్దవెంతుర్ల,ఎర్రగుడి, హనుమంతుగుండం, కమ్మవారి పల్లి, నాగిశెట్టిపల్లి,బి. ఉప్పులూరు,కొలిమిగుండ్ల, మీర్జాపురం, ఉమ్మాయిపల్లె, కోరుమాని పల్లె, తోల్లమడుగు తదితర గ్రామాల పరిధిలో 9000 ఎకరాలకు పైగా శనగ పంటను అన్నదాతలు సాగు చేశారు. మండలంలో రబిలో వర్షాధారంగా రైతన్న లు సాగు చేసే ప్రధాన పంట శనగనే. పంట దిగుబడి ఎకరాకు 3నుండి4 క్వింటల్ లోపు వస్తున్నట్లు రైతన్నలు తెలిపారు. పంట బాగా కళకళలాడుతూ ఉన్నప్పుడు డిసెంబర్ లో వచ్చిన మొగలి మంచు దిగుబడిని దెబ్బతీసింది.ఎకరాకు రు 20వేల నుండి 25వేల పెట్టుబడి పెట్టి సాగు చేస్తే దిగుబడి కన్నీరు తెప్పిస్తున్నది. బహిరంగ మార్కెట్లో సెనగ ధరలు కూడా రోజురోజుకు తగ్గుముఖం పట్టడంతో రైతన్నలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం కూడా సెనగ సాగుచేసిన రైతన్నలు నష్టాలను మూట కట్టుకున్నాడు.

వైసీపీ బలోపేతానికి కృషి చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు కృషిచేయలని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. నంద్యాలలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా స్థాయిలో వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో వివిధ హోదాల్లో కార్యవర్గ సభ్యులను వివిధ పదవుల్లో నియమించారు. ఈ మేరకు వారు పదవీ ప్రమాణ స్వీకారం చేపట్టారు. అనంతరం మీడియా సమావే శంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, జెడ్పీ అధ్యక్షుడు పాపిరెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్రెడ్డి, గంగుల బిజేంద్రా రెడ్డి, నందికొట్కూరు ఇంచార్జి డా.ధార సుధీర్, శ్రీశైలం నియోజకవర్గ ఇంచార్జి శిల్పా భువనేశ్వర్రెడ్డి, భూమా కిషోర్ రెడ్డి,రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు డా.శశికళారెడ్డి, నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాయలసీయ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రానున్న ఎన్నికల్లో విజయం సాధించేందుకు, పార్టీ సంస్థాగతంగా బలపడేందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు, నేడు వివిధ హోదాల్లో పదవీ బాధ్యతలను చేపట్టిన ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. పార్టీలో ఉంటూ పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తున్న వారిని గుర్తించి వారికి సమున్నత స్థానాన్ని కల్పించడం జరిగిందని, వారందరు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ విజయానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోవడానికి పట్టుదలతో పనిచేయాలని కోరారు.

శిలువలు తొలగించడం అన్యాయం

విశాలాంధ్ర - చాగలమర్రి : క్రైస్తవులకు సంబంధించిన సమాధులపై ఏర్పాటు చేసిన శిలువలను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడం అన్యాయం అని చాగలమర్రి సిఎస్ఐ డీనరి చైర్మన్ రెవ. చంద్రశేఖర్,సంఘపెద్దలు విజయ రాజు,యోహాన్,జానీ,జయపాల్ తదితరులు పేర్కొన్నారు. పట్టణంలోని న్యూబిల్డింగ్స్ సమీపంలో ఎన్నో ఏళ్ళు నుంచి ఏర్పాటు చేసిన క్రైస్తవుల సమాధులపై గల శిలువ గుర్తులను తొలగించి ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు.ఈ సంఘటనకు పాల్పడిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సంఘటనకు నిరసనగా సిఎస్ఐ చర్చి ఆవరణంలో నిరసన చేపట్టారు.విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ రూరల్ సిఐ మురళిధర్ రెడ్డి,ఎస్ఐ హరిప్రసాద్ లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

భారత జట్టుకు అభినందనలు : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : మహిళ అండర్ 19 టి20 ప్రపంచ కప్ పోటీల్లో విశ్వ విజేత నిలిచిన భారత జట్టుకు రోడ్లు భవనాలు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభినందనలు తెలిపారు . వరల్డ్ కప్ ఫైనల్ డిపెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టిన భారత టీమ్ అద్భుతమైన పోరాట పటిమతో దక్షిణాఫ్రికాపై 9వికెట్ల తేడాతో చారిత్రాత్మక విజయం సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. అలాగే తన ఆల్ రౌండ్ ప్రదర్శనతో వరుసగా రెండోసారి భారత్ దేశాన్ని విశ్వవిజేతగా నిలవడంలో అసాధారణ ప్రతిభ కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్,ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా,నిలిచిన తెలుగమ్మాయి గొంగడి త్రిషను అభినందించారు. వరుసగా రెండోసారి విశ్వ విజేతగా భారత మహిళల క్రికెట్ టీమ్ గెలుపొందడం భారతీయులకు గర్వకారణంని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేది సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : దేశవ్యాప్తంగా నిరుపేద పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై ముందుండి పోరాడే పార్టీ సీపీఐ పార్టీని సీపీఐ మండల కార్యదర్శి జి.హరినాథ్ పేర్కొన్నారు. గోస్పాడు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి ఎస్ మౌలా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జి.హరినాథ్, మండల సహాయ కార్యదర్శి ఎస్ జిలాని భాష మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. గోస్పాడు మండలంలో వేలాదిమంది ఇల్లు లేని నిరుపేదలు సీపీఐ పార్టీ ఆధ్వర్యం లో స్వీయ అర్జీలను ప్రభుత్వ అధికారులకు ఇవ్వడం జరిగిందని వెంటనే వాటిని పరిశీలించి ఇండ్ల స్థలాలు కేటాయించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని నాయకులు హెచ్చరించారు. అనంతరం 2025 పార్టీ సభ్యత్వాలు సభ్యులకు అందించడం జరిగింది. ఈ సమావేశంలో నాగరాజు, చిన్న ఉసేని, పాపన్న, రామకృష్ణ, పెద్ద ఉసేని, సురేష్, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు, చిన్న మదిలేటి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలోని బనగానపల్లె సర్కిల్ వద్ద వడ్ల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బొల్తా పడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు గ్రామ ప్రజలు తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణం నుండి బనగానపల్లెకు వెళ్తున్న వడ్ల లోడు ట్రాక్టర్ బనగానపల్లె పెట్రోల్ బంకు సర్కిల్ దగ్గరకు వచ్చేసరికి ప్రమాదవశాత్తు బోల్తా పడిందని స్థానికులు తెలిపారు. అందులో ఉన్న గుడ్ల సంచులు కింద పడ్డాయి ఇలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

పెట్టుబడిదారులకు అందలం..

పేదలకు అందని ద్రాక్షలా బడ్జెట్

విశాలాంధ్ర-కోవెలకుంట్ల : పెట్టుబడిదారులకు అందలం ఎక్కించే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలు యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌గా రైతు వ్యతిరేక బడ్జెట్‌గా ఉంది మద్దతు ధరలు రుణమాఫీ ప్రస్తావన లేదని ఆరోపించారు. బడ్జెట్ సవరించి రైతులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో నిధులు కేటాయిం పు లేకపోడవంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు కేటాయింపు లేక పోవడం పట్ల కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలీ డిమాండ్ చేస్తూ బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాలు యాదవ్ ఈ కార్యక్రమంలో బాబు బాలన్న పాపన్న శీను మధు శేఖర్ కొండారెడ్డి మోహన్ రెడ్డి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - ప్యాపిలి : పట్టణంలోని ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతి దేవి అమ్మవారుకు వేద పండితులచే ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. విగ్రహాదాత కుమార్, హాజరైన విద్యార్థులకు, భక్తులకు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ రాజా నారాయణ మూర్తి అన్నదానం ఏర్పాటు చేశారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో గౌడు కులస్తులకు ప్రభుత్వము మద్యం షాపు కేటాయించిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ విజయ కుమార్ అన్నారు. ఆదివారం ఎక్సైజ్ స్టేషన్ లో ఈడిగ కులస్తులకు ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో కేటాయించబడిన మద్యం షాపు గురించి ఈడిగ (గౌడ్)కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టెండరు ఏవిధంగా వేయాలి, క్యాస్ట్ సర్టిఫికేట్ (కుల ధ్రువీకరణ పత్రము) ఏవిధంగా తెచ్చుకోవాలి అన్న విషయంపై అవగాహన కల్పించారు. షాపునకు 50% లైసెన్స్ ఫీజు మాత్రమే వసూలు చేయబడుతుంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఐదవ తేదీ సాయంత్రం ఐదుగంటల వరకు ఉంటుందన్నారు. ఎవరి ప్రలోభాలకు, ఎవరికీ భయపడకుండా నిర్భయంగా దరఖాస్తులు సమర్పించాలని వెల్లడించారు.

బాల అకాడమీ విద్యార్థుల పతకాల పంట

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కార్ప్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవంను పురస్కరించుకొని ఆదివారం ఎస్ పిజి హైస్కూల్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మాబాల అకాడమీ పాఠశాల విద్యార్థినులు ఎస్.బుష్రాఅంజుమ్, ఆఫ్షా అంజుమ్ మొదటి స్థానంలో ప్రతిభను కనపరచగా చిత్రలేఖనం పోటీలలో కూడా విద్యార్థినిలు ఎస్.ఉమేరా తబస్సుమ్ మొదటి స్థానంలో ప్రతిభను కనబరచగా ప్రోత్సాహకపు బహుమతిని జె.సాయి అక్షయలు సాధించారని పాఠశాల కరెస్పాండెంట్ రవి,మాధవిలతలు తెలిపారు. విద్యార్థులకు ముఖ్య అతిథుల సమక్షంలో ప్రశంసాపత్రం, మెమొంటోలను అందజేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఉరుకుంద క్షేత్రంలో భక్తుల నీరాజనం



విశాలాంధ్ర - కౌతాళం: ఉరుకుంద (ఈరన్న) నర సింహ స్వామి కుంభాభిషేక కార్యక్రమం శాస్త్రోక్తంగా వేద పండితుల మధ్య వేద పఠనం చేస్తూ యాగశాలలో ఆదివారం ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయ రాజు ఆధ్వర్యంలో శాస్త్రోతంగా అంకురార్పణ గావించారు. ఉరుకుంద క్షేత్రం ఈరన్న నామస్మరణంతో, వీరన్న శరణు శరణు ఘోషతో క్షేత్రం పరవశించి పోయింది. స్వామివారి కుంభాభిషేక ఘట్టానికి రెండో రోజు వేద పండితులు, ఆలయ అర్చకులు, అధికారులు మంగళ వాయిద్యాల మధ్య యాగశాలలో అఖండ దీపారాధన, గోమాత, గణపతి పూజ ఉత్సవాలు, త్రిశూల పూజలు, కుంభాభిషేకం నిమిత్తం దేశంలోని సప్త నదుల నుంచి తెచ్చిన పవిత్ర జలాలకు ప్రముఖ సిద్ధాంతి సీతారామనుజ ప్రసాద్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పాండు రంగా రెడ్డి, డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సూపరింటెం డెంట్ వెంకటేశ్వర్లు, మల్లికార్జున, ప్రధాన అర్చకులు వీరప్ప స్వామి, ఉప ప్రధానార్చకులు మహాదేవ స్వామి, రాజ స్వామి ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేక పూజలు జరిపించారు. కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా చేపట్టిన కళాపకర్షణ వేడుక శాస్త్రోక్తంగా సాగింది. రాజగోపురం వేద పఠనం గావిస్తూ జీర్ణోద్ధరణలో భాగంగా గోపురంపై పాత కలశాలను తొలగించారు. సోమవారం కుంభాభిషేక కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుపుతున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలతో పోలీస్ శాఖ ఆర్డబ్ల్యూ శాఖ విద్యుత్ వారితో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కుంభాభిషేక మహోత్సవము అంగరంగ వైభవంగా జరపడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఘనంగా కామ్రేడ్ గుమ్మల ఆంజనేయ 33వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - మద్దికెర : మండల పరిధిలోని పెరవలి గ్రామంలో కామ్రేడ్ గుమ్మల ఆంజనేయ 33వ వర్ధంతి వేడుకలను ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల సీపీఐ కార్యదర్శి నాగరాజు యాదవ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ గుమ్మల ఆంజనేయ దార్శానికుడని ఆయన పేదల పక్షాన నిలిచి ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. దున్నే వాడిదే భూమి అని, పేద ప్రజలను మోసం చేసి వేల ఎకరాలు ఆక్రమించుకున్న భూస్వాముల గుండెలలో సింహ స్వప్న లా నిలిచారన్నారు. సీపీఐ సిద్ధాంతాలను నియమ నిష్ఠలతో పాటించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వర్మ, సుధాకర్, హనుమన్న, కోదండ రాముడు తదితర నాయకులు పాల్గొన్నారు.

స్నేహితుల ఆపన్న హస్తం..

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి ఆదివారం స్నేహితులు ఆర్థిక సాయం అందజేసి, భయపడకండి, తాము ఉన్నామంటూ భరోసా ఇచ్చారు. పెద్దకడబూరు గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన తంబళ పూల రంగస్వామి ఆత్మ హత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న 2005-06లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు వీరేష్, రాజు, క్రాంతికుమార్, అమృత్, మారెప్ప, రామాంజనేయులు తదితరులు మృతుని కుటుంబాలను పరామర్శించారు. బోయ శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించి భార్యకు రూ.16 వేల నగదు, నిత్యావసర వస్తువులను అందజేశారు. తంబళ పూల రంగస్వామి తల్లి తంబళ ఈరమ్మను ఓదార్చి, ధైర్యం చెప్పి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం నిత్యావసర వస్తువులు, రూ.16 వేల నగదును అందజేశారు. తోటి స్నేహితులు మృతి చెందడంతో తమ వంతుగా అందరూ చేయి చేయి కలిపి మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

క్రీడల్లో రాణించాలి : శంకర్‌శర్మ

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యంగా జీవించాలంటే క్రీడల్లో రాణించాలని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు నగరంలోని పెద్ద మార్కెట్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన యూనివర్సల్ బుడోకాన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వివిధ రకాల బెల్టులను, మెమొంటోలను ప్రధానం చేశారు. విద్యార్థులు కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ పొందడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులోనూ రాణిస్తారన్నారు. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రాణాయామం, యోగ, మెడిటేషన్ వంటి ఆరోగ్యానికి ఉపయోగపడే అంశాలు మిళితమై ఉంటాయన్నారు. ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో విద్యార్థులు చదువులోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పేరుకే పరిశ్రమల హబ్..

- స్థానిక యువతకు ఉపాధి నిల్...
- స్థానికేతరులకు ఉపాధి ఫుల్..
- ఉపాధిలేక అల్లాడుతున్న నిరుద్యోగ యువత
- ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర - ఓర్వకల్లు: ఓర్వకల్లులో వేల ఎకరాల్లో సోలార్, సిలికాన్ శాండ్ ఎయిర్పోర్టు, జయరాజ్ స్టీల్ ప్లాంట్ డీఆర్‌డీఏ తదితర పరిశ్రమలు ఏర్పాటైనప్పటికీ స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫల మయ్యాయి. స్థానికేతరులైన బీహార్ ఒరిస్సా ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందినవారికే ఉపాధివకాశాలు ఎక్కువగా కల్పిస్తున్నారు. మండలంలోని నిరుద్యోగయువత పట్ల పరిశ్రమలాల్లో చిన్నచూపు చూస్తున్నారు. మండల పరిధిలోని హుసేనాపురం ఓర్వకల్లు, నన్నూరు, శకునాల, లోద్దిపల్లె, కాల్వ, ఉయ్యాలవాడ తదితర గ్రామాల్లో చదువు కున్న వారికి నిరుద్యోగాలు ఉపాధిలేక తెలంగాణ, కర్ణా టక, తమిళ నాడు తదితర రాష్ట్రాలకు వలసవెల్లి ఉపాధి పొందుతున్నారు. నైపుణ్యం ఉన్నప్పటికీ యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో నెలకొన్న పరిశ్రమల్లో స్థానికులకే 75శాతం ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికి, నెలకొల్పిన పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ప్రస్తుత నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ ఏసీ నాయకులు గుట్టపాడు శ్రీరాములు మండలం లోని నిరుద్యోగయుతకి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరుతూ సీఎం చంద్రబాబునాయుడిని కలిశారు. స్థానిక యువతకు ఉపాధి కల్పనలో ఇప్పటికైనా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయో, లేదా అని యువతీ, యువకులు చర్చించుంటున్నారు

పరిశ్రమాల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలి

ఆవుల రమేష్, సీపీఐ మండల కార్యదర్శి : ఓర్వకల్లు మండలంలో సోలార్, జైరాజ్ ఇస్పత్ స్టీల్ ప్లాంట్ పరిశ్రమాల్లో మండలంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించకుండా, స్థానికేతరులకే అవకాశాలు మెండుగా కల్పించారు. ఇప్పటికైనా మారాలి, పరిశ్రమలు రావాలి, పరిశ్రమలకు సీపీఐగా తాము వ్యతిరేకం కాదు, సంపూర్ణంగా ఆహ్వానిస్తాం. కానీ ప్రభుత్వం స్థానిక యువ తకు 80 శాతం ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో డ్రోన్ ఎలక్ట్రికల్ కార్ల పరిశ్రమలను అడ్డుకుంటాం.

నిరుద్యోగులకు ఉపాధికల్పించాలి - రాయలసీమ రవీంద్రనాథ్:

మండలంలోని యువతకు ఉపాధి కల్పించడంలో గత పదేళ్లుగా ప్రభుత్వాలు విఫలం చెందాయి. ఇప్పటికైనా స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి. నిర్లక్ష్యం చేస్తే ప్రజా సంఘాలను కలుపుకొని పరిశ్రమల ఎదుట ఆందోళన చేపడతాం.

5న జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 5న కార్మిక వ్యతిరేక బడ్జెట్ కాపీలను దగ్ధం చేయాలని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్ తెలిపారు. ఎమ్మిగనూరు సీపీఐ కార్యాలయం విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు వీరేష్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, విజేంద్ర మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడులను ఏప్రిల్ 1 వ తేదీ నుండి అమలు చేయాలని చూస్తున్నారన్నారు. ఈ నెల 5న పది కేంద్ర కార్మిక సంఘాలు తల పెట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమా వేశంలో ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేష్, పట్టణ ఉపాధ్యక్షులు శివ, పట్టణ సహాయ కార్యదర్శి నరసింహ గౌడ్, వీరాంజనేయులు గౌడ్ పట్టణ నాయకులు ఖాజా, నరసింహులు, బాష పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల మేరకు ఉచిత ఇసుక సరఫరా

విశాలాంధ్ర -గోనెగండ్ల: ఇసుక ఉచితంగా కావలసిన వారు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా చేయద్దు అని సీఐ గంగాధర్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహ నాలు నడపొద్దన్నారు. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాప్స్ నిర్వహిస్తే కేసులు నమోదు చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

తెలుగు కల్పవల్లి శతకం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్య నారాయణ అధ్యక్షతన కమలా కళానికేతన్ సాహితీ సంస్థ 39వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు కల్పవల్లి శతకం పుస్తకావిష్కరణ సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కవి, విమర్శకులు సవ్వప్ప గారి ఈరన్న రచించిన 73వ పుస్తకం తెలుగు కల్పవల్లి శతకం పుస్తకావిష్కరణకు పుల్లయ్య యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేయగా, కాశీం శెట్టి పుస్తకాన్ని ఆవిష్కరించారు. వెంకటేశ్వర యాదవ్ పుస్తకాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సవ్వప్ప గారి ఈరన్న తెలుగు భాష పరిరక్షణకు చేస్తున్న కృషి, సాహితీ సేవను కొనియాడారు. పుస్తకావిష్కణ అనంతరం కార్యక్రమానికి హాజరైన అధితులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు రంగన్న, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అవిశ్రాంత పోరాట యోధుడు కామ్రేడ్ గోకారి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: కామ్రేడ్, పెద్దింటి గోకారి తన చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలో ఉంటూ పీడిత ప్రజల కోసం పోరాటం చేసిన అవిశ్రాంత పోరాట యోధుడు కామ్రేడ్ గోకారి అని వక్తలు కొనియాడారు. నగరంలోని గోకారి నగర్ లో ఆదివారం న్యూడెమోక్రసీ నాయకులు రమణ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి వెంకటస్వామి, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, అఖిల భారత రైతుకులీ సంఘం జిల్లా నాయకులు రాజు పాల్గొని గోకారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ గోకారి పీడిత ప్రజల కోసం నిర్బంధాలు, జైలు శిక్షలు అనుభవిస్తూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పీవైఎల్ నగర కార్యదర్శి రాము, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు మౌలాబీ, ఎల్లమ్మ, పట్టణ పేదల సంఘం నాయకులు బ్రహ్మయ్య, రవి, ప్రసాద్ గోకరీ కాలనీవాసులు పాల్గొన్నారు.

అక్రమంగా కొండను తవ్వుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర- వెల్దుర్తి: మండల పరిధిలోని నర్సాపురం గ్రామ సమీపంలో అక్రమంగా కొండను పగలగొట్టి గ్రానైట్‌గా మార్చి ఎలాంటి పర్మిషన్ లేకుండా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని నరసాపురం గ్రామ సమీపంలో ఉన్న కొండను పరిశీలించాకే, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు మండలంలో గ్రానైట్ అక్రమంగా కొండలు త్రవ్వడం చాలా బాధాకరమన్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా కొండను తవ్వడం సంబంధిత మంచిదికాదన్నారు. అధికారులకు ఫోన్ చేస్తే ఫారెస్ట్ అధికారులకు ఫోన్ చేయండి, మా పరిధిలో లేదంటూ సమాధానమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిన్నమాదులు, డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

లక్షల డప్పులు - వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర- వెల్దుర్తి: ఈ నెల 7న పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డి పోగు భాస్కర్ మాదిగ ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో లక్ష డప్పులు వేల గొంతులు వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాయకంటి గిడ్డయ్య మాదిగ అధ్యక్షతన విడుదల చేశారు. ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ పాల్గొన్నారు.

అబాకస్, మ్యాథ్స్ జోనల్ పరీక్ష పోటీలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండల పరిధిలోని మండగిరి గ్రామ పంచాయతీలో అమరావతి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రైసింగ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయి పరీక్ష పోటీలను నిర్వహించడం జరిగింది. పట్టణంలోని దాదాపు 40 ప్రైవేట్ పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందన విద్యార్థులకు కరస్పాండెంట్ రామకృష్ణ, మిల్టన్ పాఠశాల పీఈటి వెంకటేశ్వర్లు, రైజింగ్ నాలెడ్జ్ ఎండి రవీంద్ర రాజులు బహుమతులను ప్రధానం చేశారు. రైజింగ్ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ ట్రైనర్ వెంకటేష్ పాల్గొన్నారు.

గణితం పోటీ పరీక్షల్లో మొదటి ర్యాంకు: గణితం పరీక్ష పోటీల్లో నెట్టేకల్ గ్రామానికి చెందిన ఏడో తరగతి విద్యార్థిని దేవిక మొదటి ర్యాంకు సాధించింది. స్థానిక మల్లికార్జున పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని రైజింగ్ నాలెడ్జ్ అబాకస్ వేదిక్ పోటీలు పాల్గొని, మొదటి ర్యాంకు సాధించింది. ఏడో తరగతి స్థాయిలో విద్యార్థిని దేవిక మొదటి ర్యాంకు సాధించి, మొదటి బహుమతి కైవసం చేసుకుంది.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (సీపీఐ) ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రావణి రెడ్డి ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆదివారం నిజాముద్దీన్ కాలనీ సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్ బాబు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణి రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతి నిరుపేద కుటుంబానికి పట్టణంలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు నివాస గృహాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే కూటమి ప్రభుత్వానికి వచ్చే పంచాయతీ, కౌన్సిలర్, కార్పొరేట్ ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు కొర్రపాటి జయమ్మ,పట్టణ కార్యదర్శి సాయి పోగు కోటమ్మ, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మి నారాయణ, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు బస్సాపురం లింగప్ప, సీపీఐ నాయకులు మన్సూర్, మహమ్మద్ బాష, సాబీర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఫీజు పోరు ఉద్యమం పోస్టరు విడుదల

విశాలాంధ్ర - ఆదోని : వైసీపీ ఆధ్వర్యంలో ఫీజు పోరు పోస్టర్‌ను వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద, గౌరవ అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు చెల్లించక పోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలను పూర్తిగా నిలిపివేసిందని, కళాశాల యాజమాన్యాలు ఫీజు చెల్లించక పోవడంతో విద్యార్థులను తరగతులకు అనుమతించడం లేదని, పేద కుటుంబాల విద్యార్థులు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు. గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి గారు, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఇసాక్, ఉమేష్, కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి, చలపతి, రామలింగేశ్వర యాదవ్, వైసీపీ నాయకులు ఏసోబ్, సర్పంచ్ రామంజి, ఎరుకల రమేష్, పరగల్లు నారాయణ, అయ్యప్ప, వేణు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జాతికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర - కోడుమూరు: వాల్మీకి జాతికి న్యాయం చేయాలని జిల్లా వాల్మీకీ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కోడుమూరులో జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ వాల్మీకి జాతి ఎస్టీ పునరుద్ధరణకు సంబంధించి కేంద్ర గిరిజన కమిషన్ ఏపీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన లేఖకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్ణీత గడువులోగా నివేదికను అందజేయాలని వారు కోరారు. వాల్మీకి జాతి రాజ్యాంగబద్ధంగా అనుభవించాల్సిన హక్కులను, ప్రయోజనాలను నివేదిక త్వరగా అందజేయడం ద్వారా జాతికి న్యాయం జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.

వైభవోపేతంగా పామయ్య తాత తిరణాల

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామంలో పామయ్య తాత తిరణాల ఆదివారం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ తిరునాల మహోత్సవం టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్ద మనుషుల సహకారంతో నిర్వహించడం జరిగింది. బొమ్మిరెడ్డి పల్లె గ్రామం నుండి కాకుండా ఇతర మండలాల నుండి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. తిరణాల మహోత్సవం శనివారం, ఆదివారం, సోమవారం నిర్వహిస్తారు. తిరుణాల మహోత్సవంలో భక్తులు అశేషంగా పాల్గొని తిలకించడం జరుగుతుంది. మామయ్య తిరణాల ప్రతి సంవత్సరం గ్రామ పెద్ద మనుషులు, ప్రజలు పాల్గొని దిగ్విజయం చేస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. నేడు బండలాగుడు పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు హాజరవుతున్నట్లు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయడం తగదు - ఎస్టీయూ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థలో నూతన సంస్కరణలు పేరుతో ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయడం ప్రభుత్వానికి తగదని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్, అకాడమిక్ కమిటీ సభ్యులు మహదేవప్ప అన్నారు. ఆదివారం ఎస్టీయూ భవన్‌లో మండల అధ్యక్షుడు చింతకుంట రామకృష్ణ అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జీవో నెంబర్ 117 రద్దు పేరుతో ప్రాథమిక పాఠశాలల విద్య వ్యవస్థలో సంస్కరణలు పేరుతో గ్రామస్థాయిలో ఉన్న వివిధ ప్రాథమిక పాఠశాలలో ఒకే పాఠశాలలకు విలీనం చేయడం తగదన్నారు. తక్షణమే ప్రాథమిక పాఠశాల విలీనాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఫౌండేషన్ పాఠశాలల పేరుతో ఒకే గ్రామంలో ఉన్న విద్యార్థులను ఒకే స్థాయిలో పాఠశాలలు ఏర్పాటు చేయడం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడం విద్యార్థుల పాలిటి శాపంగా మారిందన్నారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంసీ సుంకన్న, ఎస్టీయూ జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ జీవో నెంబర్117 ద్వారా మిగిలి మిగిలిపోతున్న పాఠశాలల అసిస్టెంట్లను 3,4,5 తరగతులు ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు కేటాయించాలని కోరారు. సమావేశంలో జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు, రామాంజనేయులు, ఎస్ఎస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

FOI No.25/ADN/Mplty/2024-25

Municipal Office, Adoni
Dt.03-01-2025.

NOTICE INVITING EXPRESSION OF INTEREST

Expression of Interest (E.O.I) from reputed Firms / Organization for providing of Quality Assurance Services at Every stage of bills from all grants including General Funds in Adoni Municipality. The intending consultants, may offer their willingness duly quoting their consultancy fees Rs.15000/- Demand Draft in favour of Municipal Commissioner, Adoni Municipality drawn in any NATIONALISED Bank only in a sealed cover to "The Commissioner, Adoni Municipality, Adoni, Kurnool Dist., Andhra Pradesh on or before 5.00 PM on 19-02-2025.For model E.O.I requisite conditions and further details contact the Municipal Commissioner, Adoni Municipality during the working hours or over by phone 98499 05859. Queries if any to be sent to the office email id: mc.adoni@cdma.gov.in

Commissioner,
Adoni Municipality.

మధ్యతరగతి ఉద్యోగులకు ఊరట కల్పిస్తున్న కేంద్ర బడ్జెట్ : ఎస్టీయూ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మధ్యతరగతి ఉద్యోగులకు ఊరట కల్పిస్తున్న కేంద్ర బడ్జెట్ అని ఎస్టియు జిల్లా నాయకులు పేర్కొన్నారు. ఎస్టియు నంద్యాల జిల్లా కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.మౌలాలి, ఎం.అజాంబేగ్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉద్యోగులు ఆదాయ పన్ను గణనలో 75శాతం ఉద్యోగులు కొత్త పన్ను విధానంలో, 25శాతం ఉద్యోగులు పాత పన్ను విధానంలో ఆదాయ గణనను సమర్పిస్తున్నారని, భవిష్యత్తులో వందశాతం ఉద్యోగులను కొత్త పన్ను విధానములోనికి తీసుకొని రావాలన్న ఆలోచనతో నేడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ నందు కొత్త విధానంలోని 87ఎ సెక్షన్ ప్రకారం టాక్స్ రిబేట్ను 25వేల నుండి 60 వేలకు పెంచారని, దీని ప్రకారం 12 లక్షల వరకు ట్యాక్స్ డబుల్ ఇన్కమ్ ఉన్నవారికి రిబేటు వర్తిస్తుందన్నారు. అదే విధంగా ఉన్నత పాఠశాలలో కృత్రిమ మేధా వినియోగాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత బ్రాడ్బ్యాండ్ సేవలను అందింస్తున్నట్లు ఈ బడ్జెట్లో ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బైలా కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, రాష్ట్ర వెబ్సైట్ కమిటీ కన్వీనర్ జి.నాగేంద్ర కుమార్, నరసింహారావు, చంద్రశేఖర్, నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ, ఉదయానంద ఆసుపత్రి ఆధ్వర్యంలో రేపు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈనెల 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా ఐఎంఏ నంద్యాల, ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి, నంద్యాల మహిళా వైద్య విభాగం సంయుక్త నిర్వహణలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఉదయానంద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భార్గవరెడ్డి, ఐఎంఏ నంద్యాల మహిళా వైద్య విభాగ అధ్యక్షురాలు డాక్టర్ కల్పన వివరాలు తెలియజేశారు. 4వ తేదీ మంగళవారం ఉదయం ఉదయానంద ఆసుపత్రి నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు క్యాన్సర్ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభిస్తారని తెలిపారు. ర్యాలీ అనంతరం క్యాన్సర్ పై ప్రజా అవగాహన కరపత్రాల విడుదల, టౌన్ హాల్ ప్రాంగణంలో ఉదయం 10:00 నుండి ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి పింక్ బస్సు లో గర్భాశయం ముఖ ద్వార క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించే ఉచిత పాప్ స్మియర్ పరీక్షలు, రాయితీతో 1500 ఖరీదు అయ్యే హెచ్ పివి వైరస్ పరీక్ష వెయ్యి రూపాయలకు,రొమ్ము క్యాన్సర్ గుర్తించడానికి చేసే మామో గ్రామ్ మూడు వేల రూపాయల బదులు రూ.500, అవసరమైన వారికి గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ గుర్తించడానికి 5000 రూపాయల విలువ చేసే కోల్పోస్కోప్ పూర్తి ఉచితంగా, 18 ఏళ్ళు దాటిన బాలికలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ రాయితీ ధరలో అందుబాటులో ఉంటాయి. ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్, డాక్టర్ నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ చికిత్స నిపుణులు డాక్టర్ సుష్మిత, క్యాన్సర్ రేడియేషన్ చికిత్స నిపుణులు డాక్టర్ సురేఖ ఈ శిబిరంలో పాల్గొంటారు. మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించడానికి, సరైన చికిత్స అందించడం ద్వారా పూర్తిగా ఆ వ్యాధి బారిన పడకుండా ఉండడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలని, ప్రజలు ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని, పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

ఆళ్లగడ్డకు చేరుకున్న ఉత్సవ పల్లకి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: పారు వేట ఉత్సవాలలో భాగంగా అహోబిల లక్ష్మీనర సింహ స్వామి పార్వేట ఉత్సవ పల్లకి ఆదివారం మధ్యాహ్నం ఆళ్లగడ్డ పట్టణంకు చేరు కుంది. ఉదయం పడకండ్ల గ్రామంలో ప్రత్యేక పూజలు అందుకున్న స్వామి పల్లకి మున్సిపాలిటీ కేంద్రమైన ఆళ్లగడ్డకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు అహోబిలం ఉత్సవ పల్లకికి స్వాగతం పలికారు. మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉన్న ప్రభుత్వ తెలుపుపై కొలువుదిరిన ఉత్సవ పల్లకికి మున్సిపాలిటీ అధికారులు, సబ్ ట్రెజరీ అధికారులు, రెవెన్యూ అధికారులు, డీఎస్పీ ప్రమోద్ కుమార్, పట్టణ సీఐ చిరంజీవి తమ సిబ్బందితో కలిసి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో ఐదు రోజులపాటు స్వామి పల్లకి పర్యటించి ఆయా వీధులలో ఉన్న తెలుపులపై ఆశీనుడై భక్తుల నుండి పూజలు అందుకోనున్నారు. ఉత్సవ పల్లకి పట్టణానికి రావడంతో ఆళ్లగడ్డలో తిరుణాల వాతావరణం నెలకొంది. కాగా ఉత్సవ పల్లకి రావడంతో పాత బస్టాండ్ నుంచి సంత మార్కెట్ వరకు వివిధ రకాల దుకాణాల వారు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంతో పోలీసులు ట్రాఫిక్ ను మళ్ళించారు.

పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షణీయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పద శ్రీ అవార్డును ప్రకటించడం పట్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యువరాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పెద్ద కడబూరులో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంతో పాటు, చిన్నపిల్లల గుండె ఆపరేషన్లు, వికలాంగుల పెన్షన్ పెంపు, వితంతువు, వృద్ధుల పెన్షన్ పెంపు వంటి ఉద్యమాల కోసం మందకృష్ణ మాదిగ అనేక పోరాటాలు చేశారన్నారు. అలాంటి వ్యక్తికి పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



విశాలాంధ్ర - ప్యాపిలి : పట్టణంలోని ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి అమ్మవారుకు వేద పండితులచే ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు, భక్తులకు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ రాజా నారాయణమూర్తి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత కుమార్, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం రామకృష్ణ పీజీ కళాశాల నందు జాతీయస్థాయి సెపక్ తక్రా పోటీలు క్రీడా భారతి గౌరవ అధ్యక్షులు రామకృష్ణరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిమ్మకాయల సుధాకర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, విశిష్ట అతిథులుగా క్రీడాభారతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ రెడ్డి, రామకృష్ణ పీజీ కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మన్ సుధాకర్, ఐఎంఎ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రవికృష్ణ, డాక్టర్ మధుసూదన్, శ్యాంసుందర్ గుప్త, మల్లికార్జున, సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ రాష్ట్ర అధ్యక్షులు ఏపీ రెడ్డి, నవనంది స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ 28 జూనియర్ నేషనల్ సెపక్ తక్రా గేమ్స్ నంద్యాలలో ఆడడం చాలా సంతోషంగా ఉందని, ఓటమి గెలుపులు సహజమని ఓడినవారు మళ్లీ ఆటను బాగా నేర్చుకొని మళ్లీ ఆడి గెలవాలని, ఓడిపోయామని డీలా పడకూడదన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులకు, స్పాన్సర్ చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో క్రీడలకు సంబంధించి ఎటువంటి సౌకర్యాలైన ఏర్పాటు చేయడానికి తెలుగుదేశం పార్టీ తరఫున సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెపక్తక్రా రాష్ట్ర సెక్రటరీ శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండే నాగరాజు, క్రీడాభారతి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివరాం రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు గోపి నాయక్, విశ్వనాథ్, భరత్ రెడ్డి దేవేంద్ర ఓబులేసు, భుజంగరావు ప్రైవేట్ ఉపాధ్యాయులు క్రీడా భారతి సభ్యులు సుబ్బారెడ్డి శివుడు,ఫెడరేషన్ సెక్రటరీలు రాష్ట్ర టీం మేనేజర్స్ కోచేస్ పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన, వైసీపీ ఎంపీలు వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : టీడీపీ, జనసేన, వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని నంద్యాల ముస్లిం జేఏసీ నాయకులు కోరారు. నంద్యాల మున్సిపల్ హైస్కూల్ వీధిలోని క్రాంతి రేఖ గ్రంథాలయంలో నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది, గౌరవా ధ్యక్షులు అబ్దుల్ సమద్, మహమ్మద్ అబుల్ లైస్‌ల ఆధ్వర్యంలో జరిగిన నంద్యాల ముస్లిం జేఏసీ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మైనారిటీలకు ఇచ్చిన హక్కులను కాలరాస్తూ ఇటీవల ఉత్తరాఖండ్లో యూనిఫార్మ్ సివిల్ కోడ్‌ను ఏకపక్షంగా అమలు చేయడం రాజ్యాంగం లోని ఆర్టికల్ 29, 30లకు వ్యతిరేకమని, ఇది రాజ్యాంగ ఉల్లంఘన అని, దీనిని నంద్యాల ముస్లిం జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏదో విధంగా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి వక్ఫ్ బోర్డును కబలించాలని ప్రయత్నిస్తున్నదని, జాయింట్ పార్లమెంటరీ కమిటీలో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి వారు ప్రతిపాదించిన అంశాలను పక్కన పెట్టడం, ఏకపక్షంగా జేపీసీలో తమ ప్రతిపాదనలను ఆమోదింప చేసుకోవడం, దేశ వ్యాప్తంగా మైనార్టీలు కోట్ల సంఖ్యలో జేపీసీకి, వక్ఫ్ బోర్డు సంస్కరణల బిల్లుకు వ్యతిరేకంగా ఈ మెయిల్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేసినా, వాటిని పక్కన పెట్టడం దీనిని సూచిస్తున్నాయన్నారు. టీడీపీ, జనసేన, వైసీపీ, ఎంపీలు ఈ శీతకాల సమావేశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించే వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా తమ ఓటును వేసి, మైనారిటీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ సద్దాం హుస్సేన్, షేక్ మస్తాన్ ఖాన్, ట్రెజరర్ ఎస్పీ బాష, మీడియా సెక్రెటరీ జాకీర్, మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: స్థానిక బాల అకాడమీ ఆవరణం నందు ఎన్.కె.హెల్త్ కేర్ డాక్టర్ నశ్యం సుహేల్ ఖలీల్ మా పూర్వపు విద్యార్థి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నందు వివిధ రకాల రుగ్మతలతో బాధపడుతున్న వారికి ఉచిత సేవలు అందిస్తూ పద్మావతి నగర్ నందు ఎన్‌కే హెల్త్ కేర్ నందు గల హాస్పిటల్ నందు కూడా ఉచిత కన్సల్టెన్సీ సౌకర్యంతో పాటు డయాగ్నో స్టిక్స్ చేయించుకోవాల్సిందిగా తెలుపుతూ ఉచిత మందులు అందజేయడం జరిగిందని బాల అకాడమీ వ్యవస్థాపకులు ఎంసి కొండయ్య తెలిపారు. రవీంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎంజీవీ రవీంద్రనాథ్ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి ఇటువంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ప్రిన్సిపల్ మాధవిలత మాట్లాడుతూ తమ విద్యా సంస్థల పూర్వపు విద్యార్థి తను చదివిన స్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో సాపసోపేతమైన నిర్ణయమని కొని యాడారు. సుహేల్ ఖలీల్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎంసీ కొండయ్య, హాస్పిటల్ సిబ్బంది, బాల అకాడమీ విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం, సుమారు 350 మంది పేషెంట్లు పాల్గొన్నారు.

నంద్యాలలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ స్మశానం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల హిందూ స్మశాన వాటిక ఆంజనేయ స్వామి దేవాలయం వెనకాల ప్రధాన మంత్రి మోడీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వర్గధామం సేవకులు హిందూ స్మశాన వాటికని శుభ్రం చేశారు. అక్కడ పేరుకుపోయిన కంప, చెత్త తీసివేసి కాలువలను శుభ్రం చేసి పనిచేసే స్థితికి తీసుకొని రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, సానిటరీ సూపర్వైజర్ మురళీధర్, శివప్రసాద్ రెడ్డి సహకారంతో కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్గధామం అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు, గెలవి రామకృష్ణ, పాదర్తి శేషబాబు, కసెట్టి కృష్ణమూర్తి, అడ్వకేట్ రావినూతల దుర్గాప్రసాద్, ఆత్మకూరు సుదర్శనం, బాబురావు, గెలివి సహదేవుడు, డాక్టర్ శ్రీకాంత్, పాలూరు సుబ్బారావు, సముద్రాల పాండురంగయ్య, గాంధీ, ప్రకాష్ తదితరులు ఇంకా పాల్గొనడం జరిగింది.

డీవీఎంసీ బాల నాగన్నకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలోని స్థానిక కొండారెడ్డి గ్రంథాలయంలో ఆదివారం ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానేరేటింగ్ సభ్యులుగా ఎన్నికైన బోధనం బాల నాగన్నకు ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో అభినందన సభ ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని వచ్చిన ఇప్పటికి ఎస్సీ, ఎస్టీల జీవితాల్లో మార్పు రాలేదని వారు అభిప్రాయపడ్డారు. దళితులు విద్య వైద్య రంగాల్లో ముందుండాలని, వారు ఆశభావం వ్యక్తచేశారు. బోధనం బాల నాగన్న నిరంతరం ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతి కోసం పోరాడుతారు అని ప్రజా సంఘాల నాయకులు ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు ఎం సుధాకర్ రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లింగన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వడ్డే సుబ్బారాయుడు,బీజేపీ జిల్లా నాయకులు అప్పపోగు వెంకటసుబ్బయ్య, జనసేన నాయకులు దోడియం గురప్ప, బుద్దిస్ట్ సంఘం ఓబయ్య, జిల్లా నాయకులు కత్తి ఓబులేసు, రాజు, సీతారామయ్య, గంగన్న, ఓబన్న, బాలయ్య, మురళి, నాయకులు ఓబులేసు, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్సీసీ పరీక్షలు

విశాలాంధ్ర - బనగానపల్లె : నెహ్రూ హై స్కూల్ ప్రాంగణంలో ఎన్సీసీ ఏ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్స్ ప్రశాంతంగా నిర్వహించారు. ఇందులో 115 ఎన్సిసి క్యాడెట్స్ గాను 109 మంది ఎన్సీసీ క్యాడెట్స్ హాజరయ్యారు. 28 ఆంధ్ర బెటాలియన్ జేసీ ఓ జత్తార్ సింగ్ వన్ ఆంధ్ర మెడికల్ కంపెనీ చీఫ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈ పరీక్షల నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను కర్నూల్ గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నెహ్రూ హై స్కూల్ కరస్పాండెంట్ కమల్ తేజ రెడ్డి కమాండర్‌ను కలిసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. కమాండర్ మాట్లాడుతూ నేటి భారతావనికి నిజాయితీగల ఆరోగ్యవంతమైన యువత దేశానికి అవసరమని తెలియజేశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ నాయక్ రాజీవ్ కుమార్ నైన్ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ చెందిన నాయక్ సే బిన్, నెహ్రూ హై స్కూల్ అసోసియేట్ ఎంసీ ఆఫీసర్ నాగరాజు, నాగ స్వామి కోవెలకుంట్ల జ్యోతి హై స్కూల్ ఎన్సీసీ ఆఫీసర్ మహేంద్ర చేశారు.

ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని నల్లమల అటవీ సమీప గ్రామమైన మహాదేవపురం గ్రామంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని శ్యామల మల్టీస్పెషలిటీ హాస్పిటల్ వారు ఆదివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతం అయ్యింది. ఈ శిబిరంలో డాక్టర్ సంజీవ జనరల్ సర్జన్, డాక్టర్ శ్యామల గైనకాలజీ, డాక్టర్ మబుసుభన్ ఆర్థోపెడిక్స్ వైద్య నిపుణులు ఉచిత వైద్య సేవలు అందించారు. గాజులపల్లి, మహాదేవపురం కోటకొండ నల్లమల అటవీ సమీప గ్రామాలనుండి సుమారు వెయ్యి మంది ఈ శిబిరంలో వైద్య సేవలను వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. గర్భిణీ మహిళలల పై ప్రత్యేక శ్రద్ధ సుమారు 500 మందికి ఉచితంగా షుగర్, హెచ్‌బీ రక్త పరీక్షలు నిర్వహించి. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నరహరి, గుడపోగుల నరసింహా మోష, రామకృష్ణ, నరహరి, ఆదాం, హరీషచంద్ర, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు. మహాదేవ పురం గ్రామంలో ఉచిత వైద్య సేవలు అందించిన వైద్యులకు వైద్య సిబ్బందికి కె.రాజేష్ గౌడ్ సన్మానం చేసి అభినందించారు.

ప్రభుత్వ నిబంధనల మేరకు ఉచిత ఇసుక సరఫరా

విశాలాంధ్ర -గోనెగండ్ల: ఇసుక ఉచితంగా కావలసిన వారు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా చేయద్దు అని సీఐ గంగాధర్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేక రుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహ నాలు నడపొద్దన్నారు. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాప్స్ నిర్వహిస్తే కేసులు నమోదు చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

దివ్యాంగుల పింఛన్‌లు తొలగిస్తే ప్రతిఘటిస్తాం

విశాలాంధ్ర - డోన్ రూరల్ : దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తే ఉద్యమిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఏఈ నాగరాజ్ గౌడ్ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీసీ సంక్షేమ సంఘం అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఈ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ దివ్యాంగులకు అన్ని రకాల పరీక్షలు చేసి సదరం సర్టిఫికెట్లను ముగ్గురు డాక్టర్లు పరిశీలించిన తర్వాత హాస్పిటల్స్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో మరొక్కసారి పరిశీలించి దివ్యాంగులకు సర్టిఫికెట్లు మెడికల్ బోర్డు ద్వారా అందజేస్తారనీ దివ్యాంగులు నిజమైన వారా, కాదా అనే విషయాన్ని సంబంధించిన డాక్టర్లు, సూపరింటెండెంట్‌ల్లు తర్వాత మెడికల్ సర్టిఫికెట్లను అందజేస్తారని, అలా అందజేసిన సర్టిఫికెట్లను జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఏజెన్సీ వారు పరిశీలించి సామాజిక పింఛన్లను మంజూరు చేస్తారని తెలిపారు. సర్టిఫికెట్లను ఇచ్చిన డాక్టర్లను సస్పెండ్ చేయాలి వారిచ్చిన సర్టిఫికెట్ల ద్వారా పింఛన్లు పొందిన దివ్యాంగులకు పెన్షన్ రద్దు దుర్మార్గకరమైన విషయమన్నారు. ప్రభుత్వ తీరు ఇలాగే ఉంటే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజావ్యా జ్యాల కింద హైకోర్టు నందు దావా వేస్తామని నాగరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇరిగెలను కలిసిన శిరివెళ్ల జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: పట్టణంలోని జనసేన కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లా రెడ్డి, ఇరిగెల సూర్య నారాయణ రెడ్డిని ఆదివారం శిరివెళ్ల జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తాహేరున్నీసా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శిరివెళ్ళ జనసేన పార్టీ నాయకులు పఠాన్ ఇబ్రహీం ఖాన్, పఠాన్ మాలి ఖాన్, పెసరాయి చాంద్ బాష తదితరులు ఉన్నారు.

ఉరుకుంద క్షేత్రంలో భక్తుల నీరాజనం

విశాలాంధ్ర - కౌతాళం: ఉరుకుంద (ఈరన్న) నర సింహ స్వామి కుంభాభిషేక కార్యక్రమం శాస్త్రోక్తంగా వేద పండితుల మధ్య వేద పఠనం చేస్తూ యాగశాలలో ఆదివారం ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయ రాజు ఆధ్వర్యంలో శాస్త్రోతంగా అంకు రార్పణ గావించారు. ఉరుకుంద క్షేత్రం ఈరన్న నామస్మ రణంతో, వీరన్న శరణు శరణు ఘోష˘తో క్షేత్రం పరవశించి పోయింది. స్వామివారి కుంభాభిషేక ఘట్టానికి రెండో రోజు వేద పండితులు, ఆలయ అర్చకులు, అధికారులు మంగళ వాయిద్యాల మధ్య యాగశాలలో అఖండ దీపారాధన, గోమాత, గణపతి పూజ ఉత్సవాలు, త్రిశూల పూజలు, కుంభాభిషేకం నిమిత్తం దేశంలోని సప్త నదుల నుంచి తెచ్చిన పవిత్ర జలాలకు ప్రముఖ సిద్ధాంతి సీతారామనుజ ప్రసాద్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పాండు రంగా రెడ్డి, డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సూపరింటెం డెంట్ వెంకటేశ్వర్లు, మల్లికార్జున, ప్రధాన అర్చకులు వీరప్ప స్వామి, ఉప ప్రధానార్చకులు మహాదేవ స్వామి, రాజ స్వామి ఆధ్వర్యంలో పాఠ శాలలో ప్రత్యేక పూజలు జరిపిం చారు. కుంభాభిషేక మహోత్స వంలో భాగంగా చేపట్టిన కళాపకర్షణ వేడుక శాస్త్రోక్తంగా సాగింది. రాజగోపురం వేద పఠనం గావిస్తూ జీర్ణోద్ధరణలో భాగంగా గోపురంపై పాత కలశాలను తొలగించారు. సోమ వారం కుంభాభిషేక కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుపు తున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలతో పోలీస్ శాఖ ఆర్డబ్ల్యూ శాఖ విద్యుత్ వారితో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కుంభాభిషేక మహోత్సవము అంగరంగ వైభవంగా జరపడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల నందు వసంత పంచమి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: పట్టణం సంజీవనగర్ నందలి శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల నందు హంస వాహిని, విద్యా ప్రదాయినీ, జ్ఞాన స్వరూపిణి అయిన సరస్వతి దేవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన వసంత పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్, డాక్టర్ రామకృష్ణా రెడ్డి, క్రీడాభారతి స్టేట్ ప్రెసిడెంట్ జనార్ధనరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా నూతనంగా విద్యనభ్యసించుటకు పాఠశాలకు విచ్చేసిన చిన్నారులకు పలక, బలపం పట్టి అక్షరాభ్యాసం చేయించారు. అలాగే వసంత పంచమి వేడుక గురించి, విశిష్టతను గురించి చక్కగా వివరించారు. ఈ వసంత పంచమి నాడు బాసర, కొలనుభారతి వంటి క్షేత్రాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ వసంత పంచమి నాడు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించినట్లయితే వారు వాక్శుద్ధి, సత్ప్రవర్తన కలిగి గొప్పవారవుతారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.